## 6న జాబ్ మేళా

గంభీరావుపేట, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ క్యాంపస్ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ అభ్యర్థుల కోసం ఈ నెల 6న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జెన్‌ఫ్యాక్ట్, బీపీఓసీ, టెక్ మహీంద్రా కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు ఉద్యోగాలు కల్పిస్తారని చెప్పారు. 2019-23 మధ్యన ఏదైనా కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులందరూ జాబ్ మేళాకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలలో ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్న ఇంటర్వ్యూలకు నిరుద్యోగులు రెస్యూమ్‌తోపాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

## పెద్దూరు సింగిల్‌విండోను సందర్శించిన కొండూరి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: పెద్దూరు సింగిల్‌విండో కార్యాలయాన్ని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ జీల కిషన్‌యాదవ్, పాలకవర్గంతో సమావేశమయ్యారు. రైతులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. సింగిల్‌విండో అభివృద్ధిపై చర్చించారు. వైస్ చైర్మన్ బెజ్జారం నారయణగౌడ్, కోనరావుపేట పీఏసీఎస్ చైర్మన్ బండ నర్సయ్యయాదవ్, కౌన్సిలర్లు భూక్యా రెడ్యానాయక్, లింగంపల్లి సత్యనారాయణ, డైరెక్టర్లు ఎరవెల్లి వెంకటరమణరావు, ల్యాగల భాగయ్య, భాస్కర్‌గౌడ్, బాలరాజు యాదవ్, భూక్యా కిషన్‌నాయక్, ఆదిపెల్లి నారాయణగౌడ్, మూషికం సత్తయ్య, సీనియర్ నేత గండ్ర రమేశ్‌రావు, ర్యాకం రమేశ్, ఉలిచె తిరుపతి, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

మొర్రాపూర్‌లో ₹20 లక్షలతో నిధులతో నిర్మించిన జీపీ భవనం

తెర్లుమద్దిలో ₹20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన

తుర్కపల్లిలో ₹16 లక్షలతో నిర్మించిన జీపీ భవనం

# ప్రారంభోత్సవానికి రెడీ

- పలు గ్రామాల్లో జీపీ భవనాలు, వంతెనలు, సీసీ రోడ్లు, పల్లె దవాఖానలు పూర్తి
- మంత్రి కేటీఆర్ చొరవతో శరవేగంగా పనులు
- నేడు ప్రారంభించనున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ముస్తాబాద్ మండలంలో మంత్రి కేటీఆర్ సాహకారంతో పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ క్రమంలో అమాత్యుడు రామన్న సూచనల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేయనున్నారు. మొర్రాపూర్‌లో ₹20లక్షలతో నిర్మించిన జీపీ భవనం, తెర్లుమద్దిలో ₹8లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం, ₹33 లక్షలతో ప్రగతి ప్రాంగణం, ₹20లక్షలతో పల్లె దవాఖాన, ₹1.77కోట్లతో నక్కవాగుపై వంతెన, సేవాలాల్‌తండాలో ₹16లక్షలతో నూతన జీపీ భవనం, తుర్కపల్లిలో ₹16లక్షలతో జీపీ భవనం, ₹10లక్షలతో సీసీరోడ్డును ప్రారంభిస్తారు. తుర్కపల్లిలో కేసీఆర్ ప్రగతి ప్రాంగణానికి భూమిపూజ చేయనున్నారు. ఆవునూర్‌లో ₹23.16లక్షలతో జీపీ భవనం, ₹33లక్షలతో ప్రగతి ప్రాంగణం, రామలక్ష్మణులపల్లెలో ₹12.60లక్షలతో వైకుంఠధామం, ₹15లక్షలతో సీసీరోడ్లు, ₹10 లక్షలతో కమ్యూనిటీహాల్ పనులు పూర్తికాగా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెర్లుమద్ది గ్రామంలో ₹1.77 కోట్లతో నక్కవాగుపై నిర్మించిన వంతెన

*ముస్తాబాద్ మండలం ప్రగతి పథంలో పయనిస్తున్నది. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నది. ఈ మేరకు పలు గ్రామాల్లో నూతన జీపీ భవనాలు, పల్లె దవాఖానలు, సీసీ రోడ్లు, వంతెనల నిర్మాణం పూర్తయింది. అమాత్యుడు రామన్న సూచనల మేరకు పూర్తయిన పనులను ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం ప్రారంభోత్సవం చేయనుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.*

*- ముస్తాబాద్, అక్టోబర్ 3*

### చాలా పనులు చేసినం..

తర్కపల్లి నూతన పంచాయతీ. గ్రామంలో ఎస్సీలు అధికంగా ఉన్నందున తనకు అవకాశం వచ్చింది. మంత్రి కేటీఆర్ సహకారంతో గ్రామంలో చాలా పనులు చేయడం తృప్తిగా ఉంది. అమాత్యుడి సహకారంతో రహదారులు, నూతన జీపీ భవనం, క్రీడాప్రాంగణం, వైకుంఠధామం, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం చేసినం. ఇందుకు సహకారం అందించిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు.

*- కాశోళ్ల పద్మ, సర్పంచ్ (తుర్కపల్లి)*

### మంత్రి కేటీఆర్ సహకారంతో..

మంత్రి కేటీఆర్ సహకారంతో గ్రామాలు ప్రగతి పథంలో ఉన్నాయి. తెర్లుమద్దిలో సుమారు రూ.మూడు కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు జరిగాయి. మారుమూల గ్రామానికి రహదారులు, వంతెన, కమ్యూనిటీ భవనాలు, పల్లె దవాఖాన, కేసీఆర్ ప్రగతి ప్రాంగణం, మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించి, మంత్రి కేటీఆర్ సహకారంతో నేడు ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉన్నది.

*-కలకొండ కిషన్‌రావు, సర్పంచులఫోరం మండలాధ్యక్షుడు*

## ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

కోరుట్లపేటలో ఏఎంసీ చైర్మన్ మోహన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 3: ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్‌ను మంగళవారం కోరుట్లపేటలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లోకుర్తి బాలమల్లు, నాయకులు సన్మానించారు. ఇక్కడ ఉప సర్పంచ్ కర్ణాకర్‌రావు, నాయకులు తాడ ప్రతాప్‌రెడ్డి, సురభి కాంతారావు, సుధాకర్‌రావు, తిరుపతిరావు, బాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రవి, తిరుపతి, కిషన్‌రెడ్డి, రాజం, అరవింద్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివశంకర్ ఉన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

ముస్తాబాద్, అక్టోబర్ 3: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని రైతుబంధు సమితి మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు పేర్కొన్నారు. మోహినికుంట పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముస్తాబాద్ జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎన్ రాజిరెడ్డి హాజరుకాగా, గోపాల్‌రావు శాలువా కప్పి సన్మానించారు. ఇక్కడ హెచ్ఎం బాపురెడ్డి, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌గౌడ్, హసీనా, సీఆర్పీలు పరశురాములు, శిరీష, కోకిల, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, లత, దేవయ్య, పానాటి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

హెచ్ఎం రాజిరెడ్డిని సన్మానిస్తున్న ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోపాల్‌రావు

## రేపాకలో అ'పూర్వ' సమ్మేళనం

ఇల్లంతకుంట, అక్టోబర్ 3: రేపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులంతా (1983-1993) మంగళవారం గ్రామంలోని కల్యాణ మండపంలో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని అనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రకాశ్, శంకర్, అమీరొద్దీన్, పూర్వ విద్యార్థులు రోండ్ల జగన్మోహన్‌రెడ్డి, మొగిలోజు కృష్ణమాచారి, శ్రీధర్‌శర్మ, లక్ష్మీపతి, మధుసూధర్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఆనందరెడ్డి, రమణారెడ్డి, రాజు, కరుణ, దూస మాధవి, సుజాత, వనజ, జ్యోతి, సత్తయ్య, భాస్కర్ ఉన్నారు.

సమ్మేళనంలో ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## మౌలిక వసతులు కల్పిస్తున్నాం

- జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక

పోతిరెడ్డిపల్లి-వెంకటాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నేతలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 3: సబ్బండవర్గాలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక పేర్కొన్నారు. మంగళవారం వారు ₹90లక్షల ఎంఆర్ఆర్ నిధులతో వెంకటాపూర్-పోతిరెడ్డిపల్లిని కలిపే 18మీటర్ల నిడివిగల బ్రిడ్జి నిర్మాణానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ, ఒకప్పుడు పోతిరెడ్డిపల్లికి వెళ్లేందుకు సరైన రోడ్డు లేకుండేదని, ప్రస్తుతం నాణ్యమైన రోడ్డుతో మారుమూల గ్రామస్తులు వెంకటాపూర్, సిరిసిల్లలో ఉన్నట్లుగానే భావిస్తున్నారన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రతిఒక్కరూ కేటీఆర్‌ను మరోమారు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ గన్నమనేని లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, నేతలు కోల నర్సయ్య, సుధాకర్‌రావు, అందె సుభాష్ ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి.. కాంగ్రెస్, బీజేపీ నేతలు

- మంత్రి కేటీఆర్ సమక్షంలో 60మంది చేరిక

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 3: ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటకు చెందిన సుమారు 60మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ వింగ్ సభ్యులు, యువకులకు మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మంగళవారం సిరిసిల్లలో డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీకి మంత్రి కేటీఆర్ వచ్చారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చొరవతో కోరుట్లపేట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లోకుర్తి బాలమల్లు ఆధ్వర్యంలో సుమారు 60మందిని మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు. ఇక్కడ ఉప సర్పంచ్ కరుణాకర్‌రావు, నాయకులు, తదితరులు ఉన్నారు.



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు